క్లుప్తంగా

స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక



ఎల్కతుర్తి: కరీంనగర్ జిల్లా తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు భీమదేవరపల్లి మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కోచ్, కొత్తకొండ పీఈటీ సునీల్‌కుమార్ శుక్రవారం తెలిపారు. భీమదేవరపల్లి గ్రామానికి చెందిన ఎల్కపల్లి సంతోష్, కొప్పూర్ గ్రామానికి చెందిన గద్ద భరత్ ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముల్కనూర్ ఎస్సై సాయిబాబు స్థానిక పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులను శాలువాతో సన్మానించారు. భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకొని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు రవీందర్, శ్రీనివాస్, కరుణాకర్, బాలరాజ్, శ్రీకాంత్, ఆనంద్ పాల్గొన్నారు.

సాజిదాబేగానికి కాకతీయ నంది అవార్డు

ఆత్మకూరు: కన్నతల్లి ఫౌండేషన్ వారి కాకతీయ నంది అవార్డుకు మండల కేంద్రానికి చెందిన టీపీటీఎఫ్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సాజిదాబేగం ఎంపికయ్యారు. ఈ మేరకు ఆ ఫౌండేషన్ నిర్వాహకులు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. అవార్డును శనివారం అందజేయనున్నట్లు తెలిపారు. అవార్డుకు ఎంపిక చేసిన సందర్భంగా నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

నేటితో గడువు ముగింపు

శాయంపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు రెండో విడత దరఖాస్తుల గడువు శనివారంతో ముగియనున్నట్లు ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మీ సేవ కేంద్రాల్లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న రసీదులతో శనివారం సాయంత్రం 5 గంటల్లోపు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు గడువు పొడగింపు ఉండదని, లబ్ధిదారులు గమనించాలని కోరారు.

గుంతల పూడ్చివేత



శాయంపేట : నేషనల్ హైవేపై ఏర్పడిన గుంతలతో తరుచూ ప్రమాదాలు జరుగుతుండగా స్థానిక పోలీస్‌లు గుంతలను పూడ్చారు. పరకాల–హనుమకొండ ప్రధాన రహదారిలో గల మాందారిపేట నుంచి కొత్తగట్టుసింగారం వరకు నేషనల్ హైవేపై ఏర్పడిన గుంతలను ఎస్సై దేవేందర్ కంకర పోయించి డోజర్‌తో చదును చేయించారు. రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి వేసిన పోలీసులకు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధితులకు పరామర్శ



ఎల్కతుర్తి: కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు పెండ్యాల తిరుపతి తండ్రి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అదే గ్రామానికి చెందిన వీరేశంగౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సుకినె సంతాజీ, చల్లా మల్లారెడ్డి, మండ సుమన్‌గౌడ్, తాళ్ల తిరుపతి, ముప్పు శ్రీకాంత్, పాక రమేష్, హింగె శ్రీకాంత్, రమేష్, నరేష్ ఉన్నారు.

శాయంపేట : మండలంలోని నూర్జహాన్‌పల్లి గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జర్పుల తిరుపతి తండ్రి జర్పుల లింగునాయక్ గురువారం అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎంపీపీ తిరుపతి రెడ్డి శుక్రవారం పరామర్శించారు. లింగునాయక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ మాజీబాయి, ఎంపీటీసీ ఉమా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ సుమన్, రమణారెడ్డి, రాజు ఉన్నారు.

గ్రామాధ్యక్షుడిగా శ్రీనివాస్


శ్రీనివాస్‌కు తిలకం దిద్దుతున్న నాయకులు

శాయంపేట : మండలంలోని పత్తిపాక ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడిగా బిల్లా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సభ్యులు పల్లెబోయిన రామరాజు, సాంబయ్య, దేశపతి, సర్వేశం శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ముదిరాజ్ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన ముదిరాజ్ నాయకులకు, సంఘం సభ్యులకు ఈ సందర్భంగా ఆయనకృతజ్ఞతలు తెలిపారు.

కూరగాయలు ఆరోగ్యానికి మేలు

- గర్భిణులు, బాలింతలకు అవగాహన
- చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన


కమలాపూర్ : చిన్నారికి అన్నప్రాసన చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

కమలాపూర్: ఆకుకూరలు, కూరగాయలతో ఆరోగ్యానికి మేలు జరుగుతుందని సర్పంచ్ పెండ్యాల రవీందర్ అన్నారు. మండలంలోని శంభునిపల్లిలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిరీష ఆధ్వర్యంలో శుక్రవారం పోషణమాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఇంటి ఆవరణ, పరిసరాల్లో ఆకుకూరల, కూరగాయాల చెట్లు పెంచాలని సూచించారు. కూరగాయాలు తినడం ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందుతుందని అన్నారు. అనంతరం కానిపర్తి పల్లె దవాఖాన వైద్యుడు అరుణ్ మాట్లాడుతూ కూరగాయల్లో ఉండే పోషకాలు, వాటి వలన కలిగే లాభాలను వివరించారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని, పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిరీష అన్నారు. చిన్నారులతో కూరగాయలు, పోషక విలువలు అనే అంశంపై ప్రదర్శనలు చేపట్టారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు సర్పంచ్ తోటకూర మొక్కలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని 5 వ అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అవగహన ర్యాలీ నిర్వహించిన అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమాల్లో హెచ్‌ఎం రత్నాకర్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, వార్డు సభ్యురాలు పెంట రాణి, అంగన్‌వాడీ టీచర్లు హేమ, పద్మకుమారి, పూర్ణిమ, ఏఎన్‌ఎంలు లావణ్య, జమున, ఆయా స్వరూప, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

శాయంపేట : గర్భిణులు, తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలని ఏఎన్‌ఎం రజితం అన్నారు. మండలంలోని నేరేడుపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం జాతీయ పోషణమాసోత్సవం సందర్భంగా చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, తీసుకుంటే కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, వాటి ద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెంపొందుతుందని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలుపుతూ గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా ఆరోగ్యంపై దృష్టి వహించాలని సూచించారు. అనంతరం పోషణ్ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయురాలు సుచరిత, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.


శాయంపేట : ప్రతిజ్ఞ చేస్తున్న టీచర్లు, విద్యార్థులు


కమలాపూర్ : తోటకూర మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రవీందర్‌రెడ్డి

సేంద్రియ వ్యవసాయంపై దృష్టిసారించాలి


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఎల్కతుర్తి: రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త ఎస్. వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో శుక్రవారం రైతు సేవ పరస్పర సహకార సంఘం 8 వ, సాగు మిత్ర రైతు ఉత్పత్తిదారుల సంస్థ 3 వ వార్షిక మహాసభలను చిదురాల రాజమౌళి అధ్యక్షతన నిర్వహించారు. సీఈఓ నవీన్‌కుమార్ వార్షిక నివేదికను సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు. కేవీకేలో ఉండే డ్రోన్ స్ప్రేయర్ ఎఫ్‌పీఓ ద్వారా రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఎఫ్‌పీఓ (రైతు ఉత్పత్తిదారుల సంస్థ)లను అభివృద్ధి పథంలో నడిపిస్తూ నాబార్డ్ ద్వారా వచ్చే పథకాలు, గ్రాంట్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సభ్యులు విత్తనాలు, ఎరువులు, పిచికారి చేసేందుకు మందులు కొనుగోలు చేసి సంస్థకు సహరించాలన్నారు. సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు పొందవచ్చని, రైతులు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాక్స్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సోనియా సభకు తరలిరావాలి


బహిరంగ సభ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కమలాపూర్: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో రేపు (ఆదివారం) నిర్వహించే సోనియాగాంధీ భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండపు చరణ్‌పటేల్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం సభకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీని ప్రజలు ఆదరించాలని కోరారు. మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కోఆర్డినేటర్ తవుటం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేశిని అయిలయ్యగౌడ్, నాయకులు రిక్కల నారాయణరెడ్డి, పోతిరెడ్డి ఓదెలు, కంబంపాటి ప్రసాద్, సముద్రాల కృష్ణ, బాలపురి కనుకరత్నం, ప్రభాకర్‌రెడ్డి, కొండ తిరుపతి, ఆకినపెల్లి భిక్షపతి, ఇనుగాల భిక్షపతి, వెంకట్రాజం, కిన్నెర కృష్ణమూర్తి, అనిల్, మనీష్, కృష్ణ, తాజ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బినామీలతో భూకబ్జాలు చేయిస్తున్న ఎమ్మెల్యే


పంట పొలాలను పరిశీలిస్తున్న ఏఐసీసీ సభ్యుడు

ఐనవోలు: బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తన బినామీలతో భూ కబ్జాలు చేయిస్తూ పర్యావరణానికి విరుద్ధంగా పట్టణాలను తయారు చేయడమేగాక కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యుడు బక్క జడ్సన్ ఆరోపించారు. ఎమ్మెల్యేపై ఈడీ, విజిలెన్స్, సీబీఐ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. మండల కేంద్రంలోని ఊర చెరువును శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక చోట్ల స్థానిక ఎమ్మెల్యే వ్యవహారంతో చెరువు మత్తడికింద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మండలంలోని పంథిని గ్రామంలో ఇటీవల తన పర్యటన సందర్భంగా శిఖం భూమిని బినామీలతో కబ్జా చేయించి కాంపౌండ్ కడుతున్న విషయాన్ని ప్రజలకు బహిరంగ పరచానన్నారు. అయితే మండల కేంద్రంలోని ఊర చెరువు కింద సుమారు 50 ఎకరాలకు నీరు రాకుండా చెరువు తూము నుంచి వచ్చే కాలువను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎమ్మెల్యే అండదండలతో మూసి వేశారని ఆరోపించారు. నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో చెరువులు, కుంటల శిఖం భూములు, నాళాలను కబ్జా చేయడం ఎమ్మెల్యేకు పరిపాటిగా మారిందన్నారు. బినామీలతో రియల్ ఎస్టేట్ వెంచర్లను నెలకొల్పడంలో ఆయనకు మించినవారులేరని ఆరోపించారు. చుట్టు ప్రక్కల రైతులను మభ్యపెట్టి, మాయచేస్తూ ప్రలోభాలకు గురిచేస్తూ బలవంతపు భూమి కొనుగోళ్లు చేస్తున్నారని విమర్శించారు. తద్వార కోట్లాది రూపాయలు ఎమ్మెల్యే ఆర్జిస్తున్నారని అన్నారు. ఊర చెరువు పరిస్థితులను లేక్ కమిటీ పూర్తిగా పరిశీలించి, నీళ్లు రాకుండా ఇబ్బందులు పడుతున్న 50 ఎకరాల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిబంధనలకు వ్యతిరేకంగా వెలుస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్లపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

మహిళా కాంగ్రెస్ ఆవిర్భావం

హన్మకొండ చౌరస్తా: 40వ జాతీయ మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని హనుమకొండలోని డీసీసీ భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సరళ.. కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను చులకనగా చూస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లలిత, లక్ష్మి, జ్యోతి, సుకన్య, సుజాత, ఎలీషా, కోమల, రజిత, మున్నీ, సువర్ణ, కొమురమ్మలతో పాటు ఆ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాతో భద్రం

నయింనగర్: సోషల్ మీడియా పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని షీ టీం ఎస్సై విద్యాసాగర్ సూచించారు. సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలపై షీ టీం ఆధ్వర్యంలో ఏకశిల హైస్కూల్‌లో శుక్రవారం అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని అన్నారు. సైబర్ మోసానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన


బ్రిడ్జి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

శాయంపేట : మండలంలోని కొప్పుల గ్రామం నుంచి మూలతాళ్ల మీదుగా పరకాల పట్టణం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్‌శాఖ అధికారులు శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. కాగా బీటీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టేందుకు అధికారులు దృష్టి సారించారు. బ్రిడ్జి పనులు చేపట్టే స్థలం వద్ద వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, ఉపసర్పంచ్ అట్ల తిరుపతి, నాయకులు నాగిరెడ్డితో కలిసి పంచాయతీ రాజ్ శాఖ డీఈ లింగారెడ్డి, ఏఈ రాజేష్‌రెడ్డి ట్రాక్టర్‌లో వెళ్లి స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే రైతుల సమస్యలు తొలిగిపోతాయని, బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే గండ్ర దంపతులకు ఎంపీటీసీ మేకల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో ప్రజలకు రవాణా కష్టాలు తొలిగిపోతాయని అన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి


ఎమ్మెల్యే ధర్మారెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

దామెర: రెడ్డి కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెర మండలంలో నూతనంగా ఎన్నికైన రెడ్డి సంఘం కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కమిటీని అభినందించి మాట్లాడారు. రెడ్డిల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కేతిపల్లి శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండి మాధవరెడ్డి, ఉపాధ్యక్షులు ఆవాల రవీందర్‌రెడ్డి, కూనాటి సునీల్ రెడ్డి, కోశాధికారి గంకిడి బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు పోలం కృపాకర్ రెడ్డి, మన్నెం ఇంద్రారెడ్డి, నాయకులు కేతిపెల్లి రాజిరెడ్డి, ఎన్‌రెడ్డి నర్సింహారెడ్డి, పుల్యాల రఘుపతిరెడ్డి, దామసాని ప్రవీణ్‌రెడ్డి, లక్కిడి శ్రీధర్ రెడ్డి, గొంది సందీప్‌రెడ్డి, రాగిడి అమరేందర్‌రెడ్డి తో పాటు తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకులకు సన్మానం


అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న అధ్యాపకులు

విద్యారణ్యపురి: రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అధ్యాపక అవార్డులు పొందిన అధ్యాపకులకు హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. కళాశాల బెస్ట్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ రాజారెడ్డి, ఉత్తమ ఐక్యూఏసీ కోఆర్డినేటర్‌గా డాక్టర్ బీ.రమేష్, ఉత్తమ అధ్యాపకులు డాక్టర్ కె.లింగారెడ్డి, డాక్టర్ ఎం.రాంబాబును అభినందించారు. అలాగే, ఇటీవల డాక్టరేట్‌లు అందుకున్న కేడీసీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే.సునీత, డాక్టర్ సోమనర్సయ్య, డాక్టర్ పీ.శంకరయ్య, డాక్టర్ రాజశ్రీని సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ వెంకన్న, జాయింట్ సెక్రటరీ డాక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు చక్రపాణికి సన్మానం

ఖిలా వరంగల్: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కరీమాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు కొత్త గట్టు చక్రపాణి అందుకున్నారు. ఈక్రమంలో పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆయనను శుక్రవారం సన్మానించారు.

గణపతి ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

ఎల్కతుర్తి: వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల్లో నిర్వాహకులు నిబంధనలు పాటించాలని వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు సూచించారు. భీమదేవరపల్లి మండలం వంగర పీఎస్ పరిధిలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలన్నారు. ప్రజలు ఇబ్బంది పడే ప్రదేశాలైన రోడ్లు, జనసంచారం ఉండే ప్రదేశాల్లో పండపాలు ఏర్పాటు చేయవద్దని కోరారు. విద్యుత్ అధికారుల నుంచి కరెంట్ అనుమతి, గ్రామ పంచాయతీ నుంచి అనుమతి పొందాలని సూచించారు. ముఖ్యంగా విగ్రహాల వద్ద డీజే బాక్సులను ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. పండపాల వద్ద నవరాత్రులు జరిగే సమయంలో ఇద్దరు కాపలా ఉండాలని అన్నారు. విగ్రహాల వద్ద దీపాలను జాగ్రత్తగా చూసుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. మండపాల వద్ద భక్తి పాటలే వినిపించాలని అన్నారు. మండపాల వద్ద మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి వేళల్లో ఎక్కువ సౌండ్‌తో పాటలు పెడుతూ స్థానికులను ఇబ్బందులకు గురి చేయవద్దని ఆయన కోరారు. యువకులు ఎలాంటి గొడవలకు పాల్పడిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. మండపాల వద్ద ఏదైనా గొడవ జరిగినట్లు తెలిస్తే వెంటనే 100కి డయల్ చేయాలన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

అనుమతి తప్పనిసరి

దామెర: మండలంలోని వివిధ గ్రామాల్లో గణపతి మండపాలు ఏర్పాటుచేసే నిర్వాహకులు విద్యుత్ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ గుర్రం రమేష్ శుక్రవారం ప్రకటనలో సూచించారు. ఒక కిలోవాట్‌కు రూ.1,560, 1.5 కిలోవాట్ వరకు రూ. 2,300. 2కిలో వాట్ వరకు 3,020, 2కిలో వాట్ల నుంచి ఎక్కువగా వినియోగించేవారు అదనంగా రూ. 1,560 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అనుమతులు లేకుండా విద్యుత్‌ను వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

రాజ్యాధికారం కోసం రణం చేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

హన్మకొండ: ముదిరాజ్‌లందరు ఏకమై రాజ్యాధికారం కోసం రణం చేయాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ అఫీషియల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని మెపా కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం గురువారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలు, సాధించాల్సిన హక్కులు, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చర్చించారు. హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని నిర్ణయించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా తమ హక్కుల కోసం పోరాడాలని సూచించారు. మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ మాట్లాడుతూ ప్రజలను విద్యావంతులు ఎప్పుడు మేల్కొలుపుతారో అప్పుడే ఆ జాతి అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని తెలిపారు. మెపా రాష్ట్ర నాయకులు మధుసూదన్, చంద్రశేఖర్, మొగిలి, డాక్టర్ వేణుమాధవ్, నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, కొత్తగట్టు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి ఘన సన్మానం


జీపీ సిబ్బందిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, పంచాయతీ పాలకవర్గం సభ్యులు

ఆత్మకూరు: స్వచ్ఛ సర్వేక్షణ్–2023 రాష్ట్ర స్థాయి అవార్డును ఆత్మకూరు గ్రామపంచాయతీ పొందిన విషయం తెలిసిందే. కాగా శుక్రవారం గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ వంగాల స్వాతిభగవాన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందిని, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. అవార్డు అందించిన సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. వార్డు సభ్యులు పాపని రవీందర్, రేవూరి ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు అందించాలి


కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

పరకాల: జూనియర్ న్యాయవాదులకు ఉపకార వేతనాలు అందించి 41(ఏ) సీఆర్.పీ.సీ రద్దు చేయాలని పరకాల కోర్టు న్యాయవాదులు కోరారు. ఈ మేరకు పట్టణానికి వచ్చిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రావణ్, సీనియర్ న్యాయవాది పున్నం రాజిరెడ్డి, లక్కం శంకర్, రాహుల్, విక్రమ్, సాయికుమార్ పాల్గొన్నారు.